సాక్షి కర్నూలు
ఆదివారం । 27 । ఆగస్టు । 2023



'రణమండల'లో భక్తుల రద్దీ

ఆదోనిఅర్బన్ : శ్రావణ మాసం రెండో శనివారం రణమండల ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు.



80 టీఎంసీల నీరు

హొళగుంద: కర్ణాటకలోని హొస్పేట్ వద్ద నిర్మించిన తుంగభద్ర డ్యాంలో 80 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 1,206, ఔట్‌ఫ్లో 9,784 క్యూసెక్కులుంది.



జల్సాల కోసం బైక్ చోరీలు

జల్సాల కోసం బైకులు చోరీ చేస్తున్న అంతర్ జిల్లా దొంగలను కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 13 ద్విచక్ర వాహనాలను రికవరీ చేశారు. 8లో▸

న్యూస్‌రీల్

గర్భిణిలకు ఉచితంగా టిఫా స్కానింగ్

కర్నూలు(హాస్పిటల్): ప్రమాదకర చిహ్నాలున్న గర్భిణిలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా టిఫా స్కానింగ్ చేయనున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.రామగిడ్డయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గర్భిణికి 18 వారాల నుంచి 22వ వారంలోపు ఒకటి, ప్రసవం లోపు మరొక టిఫా స్కానింగ్ చేయించాలన్నారు. ఈ స్కానింగ్ ద్వారా గర్భంలో ఉన్న శిశువు పెరుగుదల, అవయవ లోపాలు, ఇతర ఆరోగ్య సమస్యలను తెలుసుకోవచ్చన్నారు. స్కానింగ్‌ను ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న సెంటర్లలో, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలో ఉచితంగా తీస్తారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ప్రమాదకర గర్భవతులను గుర్తించి వారిని ఈ స్కానింగ్ కేంద్రాలకు రెఫర్ చేయాలన్నారు.

28న జెడ్పీలో స్పందన

కర్నూలు(అర్బన్): కర్నూలు జిల్లాపరిషత్ మీటింగ్ హాల్‌లో ఈనెల 28న సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలో కూడా స్పందన కార్యక్రమం కొనసాగుతుందని.. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మిర్చి క్వింటా గరిష్టం రూ. 22,800

నంద్యాల(సెంట్రల్): స్థానిక టెక్కె మార్కెట్ యార్డులో ఎండు మిర్చి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సూపర్-10, తేజ, సూపర్-5, బ్యాడిగ రకాలు అమ్మకానికి వస్తున్నాయి. శనివారం యార్డులో సూపర్-10 రకం జనరల్ కనిష్ట ధర క్వింటాలు రూ.20000, గరిష్ట ధర రూ.22800, మోడల్ ధర రూ.22100 గా ధర పలికింది. సూపర్-10 తాలు రకం క్వింటాలు కనిష్ట ధర రూ.10800, గరిష్ట ధర రూ.10800, మోడల్ ధర రూ.10800గా నమోదైనట్లు మార్కెట్‌యార్డు అధికారులు తెలిపారు.

- 28న జగనన్న విద్యా దీవెన మూడో విడత విడుదల
- 38,597 మంది విద్యార్థులకు ప్రయోజనం
- 35,074 మంది తల్లుల ఖాతాల్లోకి జమ కానున్న రూ.25.03 కోట్లు
- నగరి నుంచి డీబీటీ ద్వారా విడుదల చేయనున్న సీఎం వైఎస్ జగన్



పేదల ఉన్నత విద్యకు ప్రభుత్వ దీవెన

కర్నూలు(అర్బన్): పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఉన్నత విద్యకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతనిస్తోంది. ఫీజులు చెల్లించలేక ఆయా వర్గాలకు చెందిన విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగిపోకూడదనే ధృడ సంకల్పంతో జగనన్న విద్యా దీవెన పథకాన్ని అమలు చేస్తోంది. అలాగే వివిధ కోర్సులు చదువుతున్న అర్హత కలిగిన విద్యార్థులందరికీ ఆహారం, హాస్టల్, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం జగనన్న వసతి దీవెన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ రెండు పథకాలకు క్రమం తప్పకుండా నిధులను విడుదల చేస్తోంది. దీంతో ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈబీసీ, మైనారిటీ తదితర వర్గాలకు చెందిన విద్యార్థులు డ్రాపవుట్స్ లేకుండానే ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ అంతకంటే ఎక్కువ కోర్సులు చదువుతున్నారు. మొదటి విడతగా ఈ ఏడాది మార్చి 19వ తేదీన జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా జిల్లాలోని ఆయా సామాజిక వర్గాలకు చెందిన 39,312 మంది విద్యార్థులకు రూ.24.38 కోట్లను (ఫీజులను) ప్రభుత్వం జమ చేసింది. అలాగే రెండో విడతగా మే నెల 24న జిల్లాలోని 30,636 మంది విద్యార్థులకు రూ.23.60 కోట్లను విడుదల చేసింది. మూడో విడతగా ఈ నెల 28న (సోమవారం) 38,597 మంది విద్యార్థులకు రూ.25.03 కోట్లను జమ చేయనుంది.

సామాజిక వర్గాల వారీగా రేపు విడుదల కానున్న మొత్తం

సామాజికవర్గం	మొత్తం విద్యార్థులు	తల్లులు	విడుదల కానున్న మొత్తం
ఎస్సీ	9543	8547	రూ.6,27,43,189
ఎస్టీ	720	620	రూ.51,03,127
బీసీ	20594	18808	రూ.12,89,74,868
ఈబీసీ	1877	1744	రూ.1,63,06,087
ముస్లిం మైనారిటీ	4991	4520	రూ.3,07,37,158
కాపు	745	720	రూ.55,07,392
క్రిస్టియన్ మైనారిటీ	127	115	రూ.9,29,614
మొత్తం:	38,597	35,074	రూ.25,03,01,435

తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు

2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి జగనన్న విద్యా దీవెన నిధులను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించింది. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ముస్లిం మైనారిటీ, కాపు, క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన మంది విద్యార్థినీ, విద్యార్థులకు చెందిన 35,074 మంది తల్లుల ఖాతాల్లోకి రూ.25,03,01,435 జమ కానున్నాయి.

నగరి నుంచి డీబీటీ ద్వారా నగదు బదిలీ

చిత్తూరు జిల్లాలోని నగరిలో ఈ నెల 28న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యా దీవెన కార్యక్రమం ద్వారా నగదును బదిలీ చేయనున్నారు. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి డీబీటీ సిస్టమ్ ద్వారా నగదు జమ కానుంది. జిల్లా కలెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల సృజన ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఈకేవైసీ తప్పనిసరి



ఈ నెల 28న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న జగనన్న విద్యా దీవెన మూడో విడతలో జిల్లాలోని 38 వేల మంది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. జగనన్న విద్యా, వసతి దీవెన కింద ఆర్థిక తోడ్పాటు పొందేందుకు అర్హులైన విద్యార్థులు గ్రామ/వార్డు సచివాలయాల్లోను, తాము చదువుతున్న కళాశాలల్లో ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి. పలు సాంకేతిక కారణాలతో అర్హులైన విద్యార్థులకు విద్యా, వసతి దీవెన విడుదల కాకుంటే వెంటనే అబ్జెక్షన్ రైజ్ చేసి వారికి ఫీజులు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం.

– జే రంగలక్ష్మిదేవి, జేడీ, సాంఘీక సంక్షేమ శాఖ

ఫీజు మొత్తం చెల్లిస్తున్నారు



నేను జీ పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫోర్త్ ఇయర్ చదువుతున్నాను. కళాశాల ఫీజు ప్రతి ఏడాదికి రూ.70 వేల ప్రకారం మొత్తం ఫీజును జగనన్న విద్యా దీవెన ద్వారా చెల్లిస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతి ఏడాది మా చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా ఫీజులను విడుదల చేస్తుండడం వల్ల ఎంతో మంది పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. ప్రభుత్వ ఆశయం మేరకు చదివి, మంచి ఉద్యోగాలు సాధిస్తాం.

– ఏ నందిని, బీటెక్,(ఈసీఈ)
జీపీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, కర్నూలు

విప్రో కంపెనీకి ఎంపికయ్యా



డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న నేను విప్రో కంపెనీలో ఉద్యోగానికి ఎంపికయ్యాను. ఇంకా కాల్ లెటర్ రాలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న జగనన్న విద్యా దీవెన ద్వారా ప్రతి ఏడాది ట్యూషన్ ఫీజు కింద రూ.16 వేలు విడుదలవుతూ వస్తోంది. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులకు జగనన్న అందిస్తున్న ఆర్థిక సహకారంతో నాలాంటి ఎంతో మంది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ప్రతి ఏడాది ఉద్యోగాలు పొందుతున్నారు.

– కే జాహ్నవి, బీఎస్సీ (ఎంఎస్‌సీఎస్),
సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల, కర్నూలు

హైకోర్టు జడ్జీలకు ఘన స్వాగతం



హైకోర్టు జడ్జి కృష్ణమోహన్‌కు పూలబొకేను అందజేస్తున్న కలెక్టర్ సృజన

కర్నూలు(సెంట్రల్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్ ప్రారంభోత్సవానికి వచ్చిన హైకోర్టు న్యాయమూర్తులకు కలెక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్ ఘన స్వాగతం పలికారు. కర్నూలు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి, కర్నూలు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డికి ఏపీ పోలీసు గెస్టు హౌస్‌లో, రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో కలెక్టర్, ఎస్పీ, ఏడో అదనపు జిల్లా కోర్టు జడ్జి జస్టిస్ భూపాల్ రెడ్డి పూలబొకేలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జడ్జీలకు శాలువా కప్పి సన్మానం చేశారు.



రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరెడ్డికి పూలబొకేను అందజేసి స్వాగతం పలుకుతున్న ఎస్పీ జి.కృష్ణకాంత్



పరుగు పందెంలో ఎస్‌ఐ అభ్యర్థులు

ప్రతిభ చాటి.. పోటీలో నిలిచి

- రెండో రోజు కొనసాగిన ఎస్‌ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు
- తుది రాత పరీక్షకు 259 మంది అర్హులు

కర్నూలు: పోలీసు నియామక ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఇప్పుడు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎలాగైనా ఎస్‌ఐ కొలువు సాధించాలని 1600, 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, తదితర ఈ వెంట్లలో అర్హత పొందేందుకు శ్రమిస్తున్నారు. రాయలసీమ రేంజ్ పరిధిలోని కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో 105 ఎస్‌ఐ పోస్టులు, 1270 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో భాగంగా కర్నూలు ఏపీ ఎస్పీ మైదానంలో నిర్వహించిన దేహదారుఢ్య పరీక్షలకు రెండవరోజు శనివారం 600 మంది అభ్యర్థులను ఆహ్వానించగా 424 మంది హాజరయ్యారు. కర్నూలు రేంజ్ డీఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ కృష్ణకాంత్ పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కనీసం రెండు ఈవెంట్లలో నెగ్గితేనే తుది రాత పరీక్షకు అనుమతి దక్కుతుంది. దీంతో వివిధ ఈవెంట్లలో అభ్యర్థులు పోటీ పడి తమ ప్రతిభను చాటి 259 మంది తుది రాత పరీక్షకు ఎంపికయ్యారు.

ఒరిజినల్ ధృవపత్రాలు తప్పనిసరి...

దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరుకావాలని డీఐజీ సెంథిల్ కుమార్, ఎస్పీ కృష్ణకాంత్ సూచించారు. లేటెస్ట్ కులధృవీకరణ సర్టిఫికెట్, క్రిమిలేయర్ సర్టిఫికెట్, ఆధార్ అడ్మిట్ కార్డు, స్టడీ మార్కు లిస్టు ఒరిజినల్స్‌తో పాటు గజిటెడ్ సంతకంతో కూడిన జిరాక్స్ సెట్లు తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు.

ఉర్దూ వర్సిటీలో డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు (న్యూసిటీ): డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి నాలుగేళ్ల హానర్స్ డిగ్రీ కోర్సుల్లో మొదటి సంవత్సరంలో చేరేందుకు ఓఏఎండీసీ పోర్టల్‌లో ఫేస్-2 అడ్మిషన్ల కింద సెప్టెంబర్ 1వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ బాయినేని శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలో బీఏ ఎకనామిక్స్, బీకామ్ కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీబీఏ బిజినెస్ అనాలిటిక్స్ హానర్స్ కోర్సుల్లో విద్యార్థులు చేరవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకు విద్యార్థులు https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సెప్టెంబర్ 4 నుంచి 8వ తేదీలోగా విద్యార్థులు తమ వెబ్ ఆప్షన్స్‌లో ఉర్దూ యూనివర్సిటీని ఎంపిక చేసుకోవాలని, సెప్టెంబర్ 12న సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు.

ప్రహ్లాదుడి వైభోగం.. చూసిన కనులదే భాగ్యం

- నిత్య సేవలతో అలరారుతున్న ప్రహ్లాదరాయలు
- వాహన, రథోత్సవ సేవలు ప్రత్యేకం
- ఏకాదశి మినహా నిత్య పంచ రథాలపై ఊరేగింపు
- సప్తరాత్రోత్సవాల్లో అశ్వ, గజ వాహనాలపై దర్శనం

మహిమాన్విత యతివరేణ్యులు శ్రీ రాఘవేంద్రస్వామి మొదటి అవతారం ప్రహ్లాదరాయలు. అలనాడు ప్రహ్లాదరాయలు యజ్ఞం చేసిన చోటనే రాఘవేంద్రులు సశరీరంగా బృందావనస్థులయ్యారు. సద్గురుడు యతి కావడంతో శ్రీమఠంలో ఉత్సవమూర్తిగా ప్రహ్లాదరాయలు వర్ధిల్లుతున్నారు. ఇక్కడ ఊరేగింపులు, వాహన సేవలు ప్రహ్లాదరాయల మూలవిరాట్‌కు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. నిత్య సేవలతో ప్రహ్లాదరాయలు అలరారుతూ భక్తజనులకు కనువిందు చేస్తున్నారు. ఉత్సమూర్తి సేవల వైభోగం తెలుసుకుందాం..

మంత్రాలయం: సద్గురు రాఘవేంద్రుడి సన్నిధిలో ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను పంచరథాలపై ఊరేగించడం ఆచారం. ఏకాదశి రోజు మినహా నిత్యం ప్రహ్లాదరాయల రథయాత్రలు ఉంటాయి. శ్రీమఠంలో చెక్క, వెండి అంబారీ, వెండి, స్వర్ణ, నవరత్న రథాలు ఉన్నాయి. రోజూ రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ప్రహ్లాదరాయల రథోత్సవాలు నిర్వహిస్తారు. 2016 ఏడాది వరకు ఇక్కడ ప్రత్యక్ష గజవాహన సేవ ఉండేది. వన్యప్రాణుల సంరక్షణ చట్టం నేపథ్యంలో 2016 డిసెంబర్ 4న అటవీశాఖ అధికారులు ఏనుగును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుత పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల చేతుల మీదుగా తిరుపతి జంతు ప్రదర్శన శాలకు తరలించారు. ఇక పంచరథాల్లో మొదటగా చెక్కరథంపై, తర్వాత వరసగా వెండిఅంబారీ, వెండి, బంగారు, నవరత్న రథాలపై రాయలను ఊరేగిస్తారు. శ్రీమఠం ప్రాకారంలో గర్భాలయం చుట్టూ రథయాత్రలు చేపడతారు.

చెక్కరథం

టేకు కలపతో చెక్క రథం తయారు చేశారు. మొదటగా ప్రహ్లాదరాయలను ఈ రథంపైనే ఊరేగిస్తారు. ఈ రథ సేవకు రోజుకు రూ. 1500 చెల్లించాల్సి ఉంటుంది.

వెండి గజవాహనం

2016 ఏడాది వరకు సహజ సిద్ధ ఏనుగుతో ఇక్కడ వాహనోత్సవం చేపడుతూ వచ్చారు. ఏనుగును తరలించిన తర్వాత వెండి గజ వాహనం అందుబాటులోకి తెచ్చారు. 15 అడుగుల ఎత్తులో వాహనం రూపొందించి భుజ భాగాన బంగారు మండపం ఏర్పాటు చేశారు.

వెండి రథం..

ఇంతకు మునుపు ఉన్న వెండి రథాన్ని ఇటీవల పునరుద్ధరించారు. ఈ ఏడాది జూలై 16 తేదీన పీఠాధిపతి సుభుదేంద్రతీర్థుల స్వహస్తాలతో కలశస్థాపన చేయించి రథోత్సవాన్ని ప్రారంభించారు. దాదాపు యాభై ఏళ్ల నుంచి ఇక్కడ వెండి రథోత్సవం చేపడుతున్నారు. వెండి రథ సేవకు రోజుకు రూ. 2,500 చెల్లించాల్సి ఉంటుంది.

స్వర్ణ రథం..

ఎగిరే గుర్రాలు, ఆకట్టుకునే దేవతామూర్తుల ప్రతిమలతో స్వర్ణ రథాన్ని రూపొందించారు. 40 ఏళ్ల క్రితం నుంచి ఈ రథం నిర్వహణ ఉందని మఠం అధికారులు పేర్కొంటున్నారు. ఈ రథ సేవకు రోజుకు రూ. 7 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

నవరత్న రథం..

కెంపు (మాణిక్యం), వజ్రం, నీలం, పుష్యరాగం, ముత్యం, పగడం (ప్రవాళం), గోమేదికం, వైడ్యూర్యములను నవరత్నాలుగా పేర్కొంటారు. ఈ రత్నాలను వినియోగించి రథాన్ని రూపొందించారు.జోడి మయూరాల (నెమళ్లు) ప్రతిమలు వాహనాలుగా అమర్చారు. రథ సేవలో పాల్గొను భక్తులు రోజుకు రూ. 13 వేలు చెల్లించి నమోదు చేసుకోవాలి.



సింహవాహనంపై కొలువుదీరిన ప్రహ్లాదరాయల సేవలో పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు (ఫైల్)



సువర్ణ పల్లకీ సేవ..

బంగారు పల్లకీ సేవకు ప్రత్యేకత ఉంది. వాహన, రథోత్సవ సేవలు ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలకు నిర్వహిస్తుండగా బంగారు పల్లకీ సేవలో మాత్రం రాఘవేంద్రస్వామి వెండి ప్రతిమను ఊరేగిస్తారు. రోజుకు రూ. 9 వేలు చెల్లించి భక్తులు సేవలో పాల్గొనాల్సి ఉంటుంది.

సప్తరాత్రోత్సవాల్లో మహారథం..

రాఘవేంద్రుల సప్తరాత్రోత్సవాల్లో భాగంగా రథోత్సవాల అనంతరం రోజుకో వాహనంలో ఉత్సవమూర్తిని ఊరేగిస్తారు. విశేష అలంకరణతో అశ్వ, గజ, సింహ వాహనోత్సవాలు నిర్వహిస్తారు. ఉత్తరారాధన రోజు మహారథంపై ప్రహ్లాదరాయలు మంత్రాలయం పుర వీధుల్లో ఊరేగుతారు.

ఇతర సేవలు..

వాహన, రథ సేవలతోపాటు ప్రత్యేకంగా రాయరు పాద సేవ చేస్తారు. అంతేగాక ఊంజల సేవ, స్వ సేవ, పూర్ణసేవలు చేపడతారు. సర్వే సేవ రూ. 300, ఊంజల సేవ రూ. 400, కనక కవచ సమర్పణ సేవ రూ. 7వేలు చెల్లించాల్సి ఉంది. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 2 గంటలు, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు సేవలు కొనసాగుతాయి. సేవ కోసం ఆన్‌లైన్‌లోనో srsmutha.org, srsmutha.online వెబ్‌సైట్లను సంప్రదించాలి.



ఇటీవల పునరుద్ధరించిన వెండి రథం

పరమ పవిత్రంగా సేవలు

మధ్వమూల సంస్థానం శ్రీమఠంలో ఆనవాయితీ పరమ పవిత్రంగా సేవలు కొనసాగుతున్నాయి. ఉత్సవమూర్తికి ఏకాదశి మినహా రోజూ రథోత్సవాలు నిర్వహిస్తాం. భక్తులు సైతం సేవల్లో పాల్గొనేందుకు అమిత ఆసక్తి చూపుతారు. భక్తులను సద్గురువు రాఘవేంద్రులు దగ్గరనుంచి దీవెనలు కురిపిస్తున్నారు. రోజురోజుకు శ్రీమఠానికి భక్తుల తాకిడి పెరుగుతూనే ఉంది.

– సుభుదేంద్రతీర్థులు, శ్రీమఠం పీఠాధిపతి

చాగలమర్రి కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

చాగలమర్రి: మండల కేంద్రమైన చాగల మర్రి లోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని దీపిక (18) ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తెలిపిన వివరాల మేరకు.. అవుకు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన రమేష్, వెంకటసుబ్బమ్మ దంపతుల కుమార్తె దీపిక స్థానిక కేజీబీవీ కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతోంది. శని వారం ఉదయం అల్పాహారం తీసుకున్న అనంతరం తాను చనిపోతానని సహ విద్యా ర్థులకు చెప్పి కళాశాల మొదటి అంతస్తుకు వెళ్తుండగా స్నేహితులు వారించి పట్టుకు న్నారు. అయినా వారి నుంచి విడిపించుకుని భవనంపైకి వెళ్లి కిందకు దూకింది. వెన్నుము కకు తీవ్ర గాయాలు కావడంతో ఎస్‌ఓ సునీత వెంటనే స్థానిక కేరళా ఆసుపత్రికి తరలిం చారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి నంద్యాలకు రెఫర్ చేయగా 108లో నంద్యాల శాంతిరాం ఆసుపత్రికి తరలించారు. విద్యా ర్థిని ఆత్మహత్యాయత్నానికి చదువు ఒత్తిడినా, ఇతర కారణాలా తెలియాల్సి ఉంది. శుక్ర వారం రాత్రి అధ్యాపక సిబ్బంది హబీబు న్నిసా, అలిమేలు బాయి, సిద్దేశ్వరమ్మలు విధి నిర్వహణలో ఉన్నారు. కాగా విద్యార్థిని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడగా అక్కడే ఉన్న ఓ అధ్యాపక సిబ్బంది సంఘటన స్థలానికి రాక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఈ కళాశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు దాదాపు 280 మంది విద్యార్థినులు చదు వు అభ్యసిస్తున్నారు. కాగా రెండేళ్లుగా ఇక్కడి సిబ్బంది మధ్య అంతర్గత విభేదాలతో విద్యార్థినులు అవస్థలు పడు తున్నట్లు సమాచారం. జిల్లా ఉన్నతాధికా రులు పూర్తి స్థాయిలో విచారణ చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ

మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపుల వేలము ప్రకటన

కర్నూలు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశము తీర్మాణము నెం. 74, తేది: 30-09-2021, మరియు స్థాయి సంఘం తీర్మానం నెం. 84, **తేది: 05.11.2022** మరియు తీర్మానం నెం. 162 **తేది: 10.08.2023** మేరకు కర్నూలు నగర పాలక సంస్థకు చెందిన ఈ క్రింద తెలుపబడిన షాపులను ఆయా తేదీలలో బహిరంగ వేలము ద్వారా కేటాయించుటకు కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయము నందలి కౌన్సిల్ హాల్ నందు ఉదయం 11.00 గంటలకు కమీషనరు గారిచే లేక వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే నిర్వహించబడును.

Date of Auction	Name of the Shopping Complex	No.of Shops	Date of Auction	Name of the Shopping Complex	No. of Shops
12.09.2023	Open Air Theatre (New Shops) Only Food Courts	12	14.09.2023	IDSMT Mpl Shopping Complex	1
	Open Air Theatre (New Shop)	1		Bangi Anantaiah Mpl Shopping	2
13.09.2023	Srinivasa Theatre Mpl Shopping Complex	6		Complex	
	52 Peta Old Busstand Mpl Complex			N R Nagar Mpl Shopping Complex	2
	Park Road Mpl Shopping Complex	3		King Market Mpl Shopping Complex	14
	Maddur Nagar Mpl Shopping Complex	4		Vinayak Ghat Mpl Shopping Complex	13

వేలము వేయు షాపుల యొక్క కొలతలు మరియు గుడ్‌విల్, ధరావత్తు మొత్తము, నెలసరి అద్దెలు మొత్తము ఈ క్రింద తెలుపడమైనది - గుడ్ విల్ మొత్తముపై వేలం నిర్వహించబడును. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రిజర్వేషన్ అమలు చేయబడును. ఈ క్రింద చూపబడిన ఓపన్ ఎయిర్ థియేటర్ క్రొత్త షాపులు (20 నుండి 31) నందు తినుబండారాలకు సంబంధించి చాట్ బండార్, పిజ్జా మరియు బర్గర్, ఐస్ పార్లర్, బిరియాని పాయింట్, జ్యూస్ సెంటర్, శాఖాహార ఫలహార శాల మరియు టి/ కాఫీ, మాత్రమే అనుమతించబడును.

వ. సం.	Name of the Mpl Shopping Complex	రిజర్వేషన్ కేటగిరి	షాపు నెం.	కొలతలు మీటర్లలో పొడవు	వెడల్పు	నెలకు నిర్ణయించిన అద్దె (రూ.)	జి.యస్.టి.	పాటధరావత్తు (రూ.)	గుడ్‌విల్ మొత్తం (నాన్ రిఫండ్)	బహిరంగవేలము నిర్వహించు తేది
1	Open Air Theatre (New) Complex)	TLF/SLF	20	3.5	3	12000	2160	48000	300000	12.09.2023
2		BC (Nayee Bramhan& Washermen)	21	3.5	3	12000	2160	48000	300000	
3		Gen	22	3.5	3	12000	2160	48000	300000	
4		Gen	23	3.5	3	12000	2160	48000	300000	
5		SC	24	3.5	3	6000	1080	24000	150000	
6		Gen	25	3.5	3	12000	2160	48000	300000	
7		SC	26	3.5	3	6000	1080	24000	150000	
8		Gen	27	3.5	3	12000	2160	48000	300000	
9		Gen	28	3.5	3	12000	2160	48000	300000	
10		Gen	29	3.5	3	12000	2160	48000	300000	
11		SC	30	3.5	3	6000	1080	24000	150000	
12		ST	31	3.5	3	6000	1080	24000	150000	
13	Open Air Theatre	TLF/SLF	11	3.5	4.8	12500	2250	50000	150000	

వ. సం.	Name of the Mpl Shopping Complex	రిజర్వేషన్ కేటగిరి	షాపు నెం.	కొలతలు మీటర్లలో పొడవు	వెడల్పు	నెలకు నిర్ణయించిన అద్దె (రూ.)	జి.యస్.టి.	పాటధరావత్తు (రూ.)	గుడ్‌విల్ మొత్తం (నాన్ రిఫండ్)	బహిరంగవేలము నిర్వహించు తేది
1	Sreenivasa Theatre	SC	2	7	3.5	2700	486	10800	32400	13.09.2023
2		Gen	4	7	3.5	5300	954	21200	63600	
3		Gen	6	7	3.5	5300	954	21200	63600	
4		Gen	6	7	3.5	5300	954	21200	63600	
5		Gen	7	7	3.5	5300	954	21200	63600	
6		PH	8	7	3.5	2700	486	10800	32400	
1	52 Peta Old Busstand	Gen	52/209	7.45	3.4	10200	1836	40800	122400	
2		Gen	52/221	8	4	12800	2304	51200	153600	
1	Park Road	Gen	40/393-12-A	9	3	12200	2196	48800	146400	
2		Gen	40/393-12-B	8.5	2.5	9600	1728	38400	115200	
3		Gen	40/393-25 & 26 (FF)	8.5	10.8	41400	7452	165600	496800	
1	Maddur Nagar	Gen	4	6.3	3.55	23500	4230	94000	282000	
2		Gen	15	6.3	3.55	23500	4230	94000	282000	
3		SC	16	6.3	3.55	11800	2124	47200	141600	
4		SC	18	6.3	3.55	11800	2124	47200	141600	

వ. సం.	Name of the Mpl Shopping Complex	రిజర్వేషన్ కేటగిరి	షాపు నెం.	కొలతలు మీటర్లలో పొడవు	వెడల్పు	నెలకు నిర్ణయించిన అద్దె (రూ.)	జి.యస్.టి.	పాటధరావత్తు (రూ.)	గుడ్‌విల్ మొత్తం (నాన్ రిఫండ్)	బహిరంగవేలము నిర్వహించు తేది
1	1DSMT	TLF/SLF	3	4.9	3.7	10000	1800	40000	120000	14.09.2023
1	Bangi Anantaiah	Gen	21 (FF)	6.1	3.6	9900	1782	39600	118800	
2		Gen	20 (FF)	6.1	3.6	9900	1782	39600	118800	
1	Narasimha Reddy Nagar	BC	4	2.7	1.9	2500	450	10000	30000	
2		Gen	16	3.2	5.4	8500	1530	34000	102000	
1	King Market	PHC	52/72-C	4.72	3.35	4500	810	18000	54000	
2		ST	52/78-A	5.34	3.96	6000	1080	24000	72000	
3		SC	52/78-B	6.25	4.27	7500	1350	30000	90000	
4		GEN	52/78-D	6.25	4.27	15000	2700	60000	180000	
5		ST	52/150-F	5.05	4.15	6000	1080	24000	72000	
6		TLF/SLF	52/150-G	5.05	4.15	12000	2160	48000	144000	
7		Gen	52/150-I	5.05	4.15	12000	2160	48000	144000	
8		Gen	52/150-L	4.88	5.79	15600	2808	62400	187200	
9		ST	52/150-M	4.88	5.79	7800	1404	31200	93600	
10		TLF/SLF	52/150-N	4.88	5.79	15600	2808	62400	187200	
11		Gen	52/150-O	5.05	4.15	12000	2160	48000	144000	
12		Gen	52/150-P	5.05	4.15	12000	2160	48000	144000	
13		Gen	52/150-A	4.9	4.05	11000	1980	44000	132000	
14		BC Nayee Brahman/ Razackas)	52/150-K	3.3	4.6	8400	1512	33600	100800	
1	Vinayak Ghat (Cellar, GF, FF)	Gen	1 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	14.09.2023
2		Gen	2 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	
3		Gen	3 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	
4		Gen	4 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	
5		Gen	5 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	
6		Gen	6 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	
7		ST	7 (FF)	6.5	4.1	9300	1674	37200	111600	
8		Gen	8 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	
9		TLF/SLF	9 (FF)	6.5	4.1	18600	3348	74400	223200	
10		Gen	1 (GF)	6.5	4.1	18600	3348	74400	223200	
11		TLF/SLF	2 (GF)	6.5	4.1	18600	3348	74400	223200	
12		Gen	4 (CELLAR)	6	3.65	15300	2754	61200	183600	
13		Gen	5(CELLAR)	6.5	4.1	18600	3348	74400	223200	

ఇతర వివరముల కొరకై ఆఫీసు పనివేళల యందు రెవెన్యూ అధికారిని గాని సంబంధిత రెవెన్యూ ఉద్యోగులను గాని అడిగి తెలుసుకొనవచ్చును మరియు సంబంధిత షరతులు మరియు సూచనలు పొందవచ్చును. డిడి మరియు క్యాష్ మాత్రమే స్వీకరించబడును. చెక్కులు స్వీకరించబడవు. షరతులలో తెలుపబడిన ధృవీకరణ పత్రములు, ధరావత్తు మరియు గుడ్‌విల్ చెల్లించిన తరువాత మాత్రమే బహిరంగ వేలమునకు అర్హులు.

సం/- కమీషనరు, కర్నూలు నగర పాలక సంస్థ, కర్నూలు

జల్సాల కోసం బైక్ చోరీలు

- పట్టుబడిన ఐదుగురు దొంగలు
- ఇందులో ముగ్గురు మైనర్లు
- రూ.13.55 లక్షలు విలువ చేసే 13 వాహనాలు సీజ్

కర్నూలు: ఇళ్ల ముందు పార్క్ చేసిన బైకులను చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్న అంతర్‌జిల్లా దొంగల ముఠాను నాల్గో పట్టణ పోలీసులు పట్టుకుని కటకటాలకు పంపారు. ఎస్‌ఐలు పెద్దయ్యనాయుడు, మోహన్ కిషోర్‌రెడ్డి, మధుసూద న్‌లతో కలసి సీఐ శంకరయ్య శనివారం మధ్యాహ్నం స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. నంద్యాల పట్టణం సలీం నగర్‌కు చెందిన షేక్ మహబూబ్ బాషా (19), హరిజన మట్టుపల్లి వెంకటసాయి కౌశిక్ (18)తో పాటు సమీప కాలనీలో నివాసముంటున్న మరో ముగ్గురు మైనర్లు జట్టుగా ఏర్పడ్డారు. జల్సాలకు అలవాటు పడి సులు వుగా డబ్బు సంపాదించుకునే మార్గాన్ని ఎంచుకున్నారు. రాత్రివేళల్లో రెక్కీ నిర్వహించి ఇళ్ల ముందు పార్క్ చేసి ఉంచిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి గుట్టుగా మరో ప్రాంతానికి దాటించి విక్రయించి వచ్చిన సొమ్ముతో జల్సాలు చేసేవారు. షేక్ మహబూబ్ బాషా ఇంటర్, వెంకటసాయి కౌశిక్ 10వ తరగతి వరకు చదువుకున్నారు. ఒకరు పెయింటింగ్, మరొకరు ప్యాకింగ్ పని చేసేవారు. జల్సాలకు అలవాటు పడి ఇందుకు డబ్బులు అవసరం అవ్వడంతో ముగ్గురు మైనర్ల(జు వైనల్స్)తో జతకట్టి చోరీల బాట పట్టారు.

ఖరీదైన వాహనాలు నడపాలన్నది మైనర్ల కోరిక...

ఖరీదైన వాహనాలు నడపాలన్నది ఆ ముగ్గురి మైనర్ల కోరిక. 6వ తరగతి లోపే చదువు మానేసిన ఆ మైనర్లకు కాలేజీ విద్యా ర్థులు నడిపే ఖరీదైన వాహనాలు నడపాలన్నది కోరిక. ఇళ్ల ముందు పార్క్ చేసిన బండ్లను చోరీ చేసి మరో ప్రాంతంలో దాచివుంచి రాత్రివేళల్లో వాటిపై తిరుగుతుండేవారు. ఈ క్రమంలోనే షేక్ మహబూబ్ బాషా, వెంకటసాయి కౌశిక్‌తో పరిచయం ఏర్పడి జట్టు కట్టి నేరాల బాట పట్టారు.

సీసీ ఫుటేజీ ద్వారా ఛేదించిన పోలీసులు...

షేక్ మహబూబ్ బాషాతో పాటు మైనర్‌కు గతంలోనే నేరచ రిత్ర ఉంది. నంద్యాల, ఆళ్లగడ్డ పట్టణాల్లో ద్విచక్ర వాహనా లను చోరీ చేసి జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చారు. ఆ తర్వాత ఐదుగురు జట్టుగా ఏర్పడి కర్నూలులో 8, నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో ఒకటి, ప్రకాశం జిల్లా కనిగిరి, బెస్తవారిపేట, ఒంగోలు ప్రాంతాల్లో నాలుగు మోటర్‌సైకిళ్లు చోరీ చేశారు. కర్నూలు కృష్ణానగర్‌కు చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాల్గవ పట్టణ పోలీసులు రంగంలోకి దిగారు. సీసీ ఫుటేజీ ఆధారంగా పక్కా సమాచారంతో సమ్మర్ స్టోరేజ్‌కు వెళ్లే దారిలో పంచలింగాలకు చెందిన నాగరాజుతోట వద్ద ఐదుగు రిని అదుపులోకి తీసుకున్నారు. నాగరాజు తోట వద్ద ఐదు మోటర్‌సైకిళ్లు, సమ్మర్ స్టోరేజీ సమీపంలోని ముళ్ల పొదల్లో దాచివుంచిన ఎనిమిది మోటర్‌సైకిళ్లు కలిపి రూ.13.55 లక్షలు విలువ చేసే 13 ద్విచక్ర వాహనాలను రికవరీ చేసినట్లు సీఐ శం కరయ్య తెలిపారు. మోటార్‌సైకిల్ దొంగలను గుర్తించడంలో ప్రతిభను కనపరచిన క్రైం పార్టీ పోలీసులు ఖాద్రి, షాకీర్, కమ లనాయక్, జినుస్, గోవిందు, ఎల్లా శివుడు, శ్రీనివాసులు, రం గన్న తదితరులను సీఐ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శంకరయ్య

మహిళలు జీవనోపాధి పెంచుకోవాలి

- సెర్ప్ సీఈఓ ఏఎండీ ఇంతియాజ్



వెల్దుర్తిలో బొరుగుల బట్టి యూనిట్‌ను పరిశీలిస్తున్న సెర్ప్ సీఈఓ ఇంతియాజ్

వెల్దుర్తి: ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక ప్రోత్సాహంతో పొదుపు మహిళలు జీవనోపాధి పెంచుకవాలని సెర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ) రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) ఏఎండీ ఇంతియాజ్ అన్నారు. శనివారం ఆయన డీఆర్‌డీఏ/వైకేపీ పీడీ నాగ శివలీలతో కలిసి వెల్దుర్తి మండల కేంద్రంలో కోళ్ల ఫారం యూనిట్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పట్టణానికే చెందిన పొదుపు మహిళ కురువ లక్ష్మీదేవి ఏర్పాటు చేసుకున్న బొరుగుల బట్టి యూనిట్‌ను పరి శీలించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ కోళ్లఫారం ఏర్పాటు చేసుకుంటున్న లబ్ధిదారురాలికి కోళ్లను అందించడంతోపాటు మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఇటీవల వైకేపీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం 23 శాతం జీతాల పెంచినట్లు ప్రకటించడంపై వైకేపీ సిబ్బంది సెర్ప్ సీఈఓకు కృతజ్ఞ తలు తెలుపుతూ సన్మానించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీధర్‌రావు, వివిధ విభాగాల డీపీఎంలు నర్సమ్మ, అబ్దుల్ రెహమాన్, డాక్టర్ అనిల్‌కుమార్, స్త్రీనిధి జీఎమ్ సాగర్, ఏసీఎమ్ శేఖర్, హీసర్ ఎన్‌జీఓ ప్రతినిధి శ్యాం పాల్గొన్నారు.

దివ్యాంగులకు హాస్టల్ వసతి

కర్నూలు(అర్బన్): నగరంలోని సీ క్యాంప్ ప్రభుత్వ వసతి గృహంలో 2023-24 విద్యా సంవత్సరానికి శారీ రక వికలత్వం ఉన్న విద్యార్థులు ప్రవేశం పొందాలని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృ ద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా శనివారం ఒక ప్రకటనలో కోరారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ జిల్లాలకు చెందిన 3వ తరగతి నుం చి ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ, ఇతర కోర్సులు చదువు తున్న విద్యార్థులు దరఖాస్తులను హాస్టల్ సంరక్షకునికి అందించాలని సూచించారు. నిబంధనల మేరకు వంద మంది విద్యార్థులకు వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, 3 పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, తల్లిదండ్రుల అంగీకార పత్రం, బ్యాంకు ఖాతా నంబర్ ఉన్న పాస్‌బుక్ మొదటి పేజీ జిరాక్స్ ప్రతులను తీసుకొని రావాలన్నారు. ప్రవేశం పొందిన వారికి ఉచిత భోజనంతో పాటు పుస్తకాలు, దుస్తులు, కాస్మోటిక్ చార్జీలు ఇస్తామన్నారు. మరిన్ని వివరాలకు: 08518-277864 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

వచ్చే నెల 18 నుంచి గణేశ్ ఉత్సవాలు

- 26న కర్నూలులో నిమజ్జనోత్సవం
- విలేకరుల సమావేశంలో గణేష్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు



మాట్లాడుతున్న నాగఫణిశాస్త్రి

కర్నూలు కల్చరల్: గణేశ్ ఉత్సవాలు సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ప్రారంభ మవుతాయని గణేష్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా సంఘటనా కార్యదర్శి డాక్టర్ నాగఫణి శాస్త్రి వెల్లడించారు. శనివారం వినాయక ఘాట్ శ్రీ వరసిద్ధి వినా యక స్వామి దేవాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినా యక చవితి పర్వదినం సెప్టెంబర్ 18వ తేదీనే జరుపుకోవా లన్నారు. కర్నూలులో ఈఏడాది 43వ గణేశ్ ఉత్సవాలను నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ఉత్సవాలను చంద్రయాన్-3 ప్రయోగంలో శాస్త్రవేత్తల విజయం, వీహె చ్‌పీ షష్టబ్ది ఉత్సవాలు, ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టా భిషిక్తుడై 350 సంవత్సరాలు అయిన నేపథ్యంలో వాటికి అంకితం చేస్తున్నామన్నారు. మట్టివినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉత్సవ సమితి నగర ప్రధాన కార్య దర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ విగ్రహాల ఎత్తులో పోటీ పడకుండా సంప్రదాయ పద్ధతిలో వేడుకల నిర్వహణకు పోటీ పడాలన్నారు. స్థానిక ఉత్సవ సమితులు కేంద్ర సమితి సూచనలు పాటిస్తూ ఎలాంటి ఘర్షణలు, అలజడు లకు తావులేకుండా ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకో వాలన్నారు. కర్నూలు శివారులోని వెంగన్న బావి సమీపం లో కోల్‌కత్తాకు చెందిన కళాకారులు మట్టి వినాయక విగ్ర హాలను తయారు చేస్తున్నారన్నారు. వారిని సంప్రదిస్తే కోరుకున్న విధంగా విగ్రహాలను సిద్ధం చేస్తారన్నారు. నవ రాత్రి పూజల అనంతరం 26వ తేదీన వినాయక నిమజ్జనో త్సవం జరుగుతుందన్నారు. ఉత్సవ సమితి నగర కోశా ధికారి సుబ్రహ్మణ్యం, నగర సహ ప్రధాన కార్యదర్శి కాశిం గి నరసింహ వర్మ మాట్లాడారు. సమితి జిల్లా సహ ప్రధాన కార్యదర్శి రంగస్వామి, సభ్యులు హనుమంతరాయ చౌదరి పాల్గొన్నారు.